


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 06 జూలై 2024

పేజీలు : 04


## ఉత్తునూరులో ఒకరిపై కత్తులతో దాడి...





**సదాశివనగర్, జులై 5, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామానికి చెందిన దొడ్లేపర్వతరావు (62) పై కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారని ఎస్సై రాజు తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి వ్యవసాయ బావి వద్ద నిద్రిస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. దాడి నుండి శతవిధాల ప్రయత్నించి తప్పించుకొని గాయాలతో బయటపడి గ్రామంలోకి పరుగులు తీసి గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. తీవ్ర గాయాలతో బయటపడ్డ ఆయనను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కత్తులతో దాడి చేయడంతో గ్రామస్తులు కలవరపడ్డారు . ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. బాధితుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తికి జైలు శిక్ష.

**ఎల్లారెడ్డి, జూలై 05, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పోలీసుల కథనం ప్రకారం పోయిన సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీన ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయం నందు చోరీకి ప్రయత్నించి పట్టుబడిన ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గుజ్జరి నాగరాజు అనే వ్యక్తికి విచారణ జరిపిన ఎల్లారెడ్డి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హారిక అతడికి ఏడు నెలల కారాగార శిక్ష విధించినట్లుగా పోలీసులు తెలిపారు.



## ఆరోగ్యానికి దివ్య ఔషధం అల్ల నేరేడు పండ్లు ..

### పలు రోగాలను నివారించే గుణం అల్లనేరేడుకు ఉంది.






**ఎల్లారెడ్డి, జూలై 05, సూర్య మేజర్ న్యూస్**

సంపూర్ణ ఆరోగ్యానికి దివ్య ఔషధంలా అల్లనేరేడు పండ్లు ఒక ఉదాహరణ గా చెప్పవచ్చు వివిధ రకాల ఆయుర్వేద చెట్లనుండి ఔషధ తయారీకి అల్లనేరేడు పళ్ళు ఉపయోగిస్తారని అంటారు. అల్ల నేరేడు మధుమేహానికి, రక్తపోటుకు, సుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు వివిధ వ్యాధిగ్రస్తులకు దివ్య ఔషధంలా పనిచేస్తుంది. ప్రాచీన కాలం నుండి అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రాచీన వైద్యులు తమ వైద్యశాస్త్రంలో తెలియజేసినట్లు చాలామంది ఆయుర్వేద వైద్యులు చెప్తుంటారు. ముఖ్యంగా అల్లనేరేడు పండ్లు వర్షాకాలం మొదలయ్యే నాటికి లభ్యమవుతాయి ఎల్లారెడ్డి డివిజన్ లోని ఎల్లారెడ్డి లింగంపేట్, గాంధారి అడవులలో లభ్యమవుతాయి. ఆయా మండలాల్లో అల్ల నేరేడు చెట్లు ఎక్కువగా ఉండడంతో, అడవిలో నివసించే లంబాడీల తెగ ఈ అల్లనేరేడు పండ్ల ను పట్టణ ప్రాంతాలకు తరలించి అమ్ముతుంటారు. గతంలో చాలా తక్కువ ధరకే లభిస్తూ ఉండేవి. రాను రాను ఆయుర్వేద డాక్టర్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలియజేయడంతో గిరాకీ బాగా పెరిగింది. గతంలో ఈ పండ్లను తినేవారు లేక చెట్లపై నుండే కిందికి రాలిపడి వృధాగా పోయేవని, కానీ ఈ మధ్యకాలంలో ఏ పత్రిక చూసిన అల్లనేరేడు పండ్లు అల్లోపతి నుండి ఇంగ్లీష్ వైద్యుల వరకు ఆల్ల నేరేడు పండ్లు తింటే నివారించవచ్చని తెలియజేస్తున్నారు. ఎండాకాలం నుండి వర్ష కాలం వరకు విరివిగా దొరుకుతాయి. అల్ల నేరేడు పండ్లు గురించి పలు పత్రికల్లో, టీవీలో కథనాలు రావడం దాంతో వీటికి మరింత డిమాండ్ పెరిగిందని, నిన్న మొన్నటి వరకు 20 రూపాయల కిలో చొప్పున ఉన్న అల్లనేరేడి పండ్లు ఇప్పుడు ఏకంగా 80 రూపాయల నుండి 100 రూపాయలకు కిలో చొప్పున అమ్ముడు పోతాయని అన్నారు. అల్ల నేరేడు ఎంతమక్కితే అంత తియ్యదనం వుంటుందని, మక్కడాని బట్టి ఎంత నల్లగా మక్కితే అంత తీపి వస్తుంది. సరిగా మక్కకుంటే కొంత తీపి కొంత చేదు కొంత పులుపు ఉంటుంది. అయినా ఈ రకం అల్లం నేరేడు పండ్లు అయినా కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్యులు ఇంగ్లీష్ వైద్యులు ప్రకటిస్తూనే ఉన్నారు. ఉదయం లేవగానే టిఫిన్ చేసిన తర్వాత కనీసం ఐదు నుండి 10 అల్ల నేరేడు పండ్లు, సీజన్ వారీగా తింటే వారికి మధుమేహ వ్యాధి బారిన పడకుండా కాపాడుకునే గుణం అల్లనేరేడికి ఉందని ఇంతే కాకుండా మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం ఇన్ఫెక్షన్ ఉంటే అల్లనేరేడు పండ్లు ఎంతో ఉపయోగపడుతుందని ఇంతే కాకుండా జీర్ణ వ్యవస్థ కూడా బాగుపడతుందని ముఖ్యంగా అమీబియాసిస్ పార్ట్ వీరేచానలకు సైతం మంచి మందుగా పనిచేస్తుందని అంటున్నారు. ఆయుర్వేద వైద్యులు తమ వైద్యం లో అల్ల నేరేడు పళ్ళు వాడుతున్నమాని ప్రకటిస్తున్నారు. అల్లనేరేడుపండ్ల తో పాటు అల్లనేరేడు గింజలను ఎండబెట్టి పొడి చేసి పండ్లు తోముకుంటే చిగుళ్ల వ్యాధులనుండి రక్షణతో పాటు పండ్లు తెల్లగా నీగ నీగ మెరిసే లాగా చేస్తుందని చక్కెర వ్యాధి గలవారు పండ్లు, కాయలు పొడిని కొద్దిగా వేడిచేసి కొద్దిగా వేడి నీటిలో కలిపి తీసుకుంటే చక్కెర వ్యాధి, కంట్రోల్ అవుతుందని కాలేయం ,వ్యాధులు చర్మవ్యాధులకు, ఉదర సంబంధిత వ్యాధులకు కూడా ఈ నేరేడు పండ్లు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని అటు యునాని వైద్యులతో పాటు ఆయుర్వేద వైద్యుల నిపుణులు చెబుతున్నారు. అల్లనేరేడు గురించి పలు పత్రికల్లో ప్రచారం కొనసాగుతోంది దీంతో ప్రజల్లో ఎంతో ఇష్టం పెరిగింది ఇటీవల అల్ల నేరేడు మొక్కలు పల్లెలో, ప్రత్యేకంగా పెంచుతున్నారు ప్రతి ఒక్కరూ అల్ల నేరేడు చెట్లు ఆయుర్వేదిక్ంగా చెట్లను పెంచుకొని ఆరోగ్యానికి రక్షించుకోవాలని పలువురు తెలియజేస్తున్నారు.





## అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 05

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం మాచారెడ్డి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్మానం పరిశీలించారు. పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను ఆదేశించారు. తర్వాత చుక్కాపూర్ గ్రామంలోని ఫ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోమని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. మరియు లీడింగ్ పనులను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం చుక్కాపూర్ లోని ఫారెస్ట్ ఏరియాలో వనమోత్స కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ఎం,పీడీవో, ఎంపీవో ఏ ఈ పి ఆర్ ఆదిత్య, ఏపీవో, ఏపీఎంఓ ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఇతరులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

### బీజేవైఎం నాయకుల డిమాండ్. కలెక్టర్ ఆఫీస్ ముట్టడి.






కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 5, సూర్య మేజర్ న్యూస్

ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని కామారెడ్డి బీజేవైఎం నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిస్తుందని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి బీజేవైఎం నాయకులు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులు ఆందోళనకు దిగారు. జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ., టిఆర్ఎస్ మోసం చేసిందని నిరుద్యోగులంతా కలిసి కాంగ్రెస్లో గెలిపించారని చెప్పారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నిరుద్యోగులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం రెండు లక్షల ఉద్యోగులు వెంటనే భర్తీ చేయాలని గ్రూప్ వన్ మెయిన్స్ కి 1:50 కాకుండా 1-200 నిష్పత్తి చేయాలని 25 వేల పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచి మరోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో బీజేవైఎం నాయకులు ఆఫీసులోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనంతరం బీజేవైఎం నాయకులు లోపలికి పంపగా కలెక్టర్ కి మెమొరండం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ శ్రీకాంత్, జిల్లా నాయకులు నరేష్, రాజశేఖర్, మండల అధ్యక్షుడు రాజేష్, శివసత్యం, కళ్యాణ్, మనోజ్, ఆనంద్, సతీష్ నాయకులు అరుణ్, శంకర్, శ్రీకాంత్, హరీష్, సాయి, రాజగోపాల్, నవీన్ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుళాయిలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

బిక్కనూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమలను అరికట్టాలని, దోమలను అరికట్టాలంటే తమ ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలను ఉంచకూడదని ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఫ్రైడే- డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇండ్ల ఆవరణలో ఉన్న నీటి నిల్వలను తొలగించారు. అనంతరం గ్రామస్తులకు నీటి నిల్వ వల్ల ఏర్పడే దుష్ఫలితాలను వివరించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంగమ్మ బ్రిడ్జిని

### త్వరగా పూర్తి నిర్మాణం చేపడతాం..

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

రామారెడ్డి, జూలై 4, సూర్య మేజర్ న్యూస్

రామారెడ్డి గ్రామ శివారులో గల గంగమ్మ బ్రిడ్జిని త్వరగా నిర్మాణం పనులు త్వరితగతిన చేపడ తామని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాటిచ్చా రని అన్నారు . ఎల్లారెడ్డిలో రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మా గౌడ్ , సీనియర్ నాయకులతో కలిసి అడిగిన సమస్యలను పరిష్కరించాలని కోరామని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మండల నాయకులు వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.



## ధరణిలోని పెండింగ్ సమస్యలని వెంటనే పరిష్కరించి విధంగా చూడాలి.

### ఆర్డీవో మన్నే ప్రభాకర్

ఎల్లారెడ్డి, జూలై 5, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఉన్న ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు కార్యాలయానికి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్, ధరణి పెండింగ్ మరియు మండల ప్రజావాణి, జిల్లా ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయాలలో అధికారులు సమయపాలన పాటించాలని సమయానికి కార్యాలయానికి రావాలని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేస్తే సహించేది లేదని వారిపై తగిన చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్లారెడ్డి మండలంలో ధరణి పెండింగ్ 90 శాతం పూర్తయిందని అలాగే డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలలో నాగిరెడ్డి పేట్, లింగంపేట్, గాంధారి లలో కూడా ప్రతిరోజు తిరిగి తనిఖీలు నిర్వహిస్తున్నానని ఆర్డిఓ తెలిపారు. ఈ వర్షాకాలంలో కావాల్సిన తగు జాగ్రత్తలు తీసుకొని అధికారులు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు.



## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### ప్రత్యేక అధికారి రాజు

**లింగంపేట్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్**

పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ప్రత్యేక అధికారి రాజు అంగన్వాడీ టీచర్ కు సూచించారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని మోతే గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని, అమ్మ ఆదర్శ పాఠశాలను, కంపోస్ట్ షెడ్డును, నర్సరీని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో పలు రికార్డులు చుసారు. కంపోస్ట్ షెడ్డులో తడి పొడి చెత్త తయారీ విధానాన్ని కార్యదర్శుని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల అభివృద్ధి అధికారి నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ ఏలేటి రామిరెడ్డి, గ్రామకార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ సంగమని ఉన్నారు.



## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన సందర్భంగా

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన





**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూలై 5**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినం (06-07-2024) సందర్భంగా శుక్రవారం స్థానిక జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరంను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సతీమణి తోట అర్చన లాంఛనంగా ప్రారంభించారు. కాగా నియోజకవర్గ ప్రజల నుండి ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చినట్లు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారని ఎమ్మెల్యే సహచర సిబ్బంది వర్గాలు తెలిపాయి. వైద్య శిబిరంలో భాగంగా వైద్య సేవలను వినియోగించుకునేందుకు వచ్చిన ప్రజలకు ప్రముఖ హాస్పిటల్స్ కు చెందిన వైద్య నిపుణులచే రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్ - రే, ఇ.సి.జి, దంత పరీక్షలు మరియు సాధారణ పరీక్షలు నిర్వహించారు. చిన్న పిల్లలకు మరియు స్త్రీలకు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు మరియు మందులు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి తోట అర్చన ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు భోజన సౌకర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు కార్యాలయ సిబ్బంది ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.

### బ్రిలియంట్ హైస్కూల్లో

## సమాచార హక్కు చట్టంపై అవగాహన.

### సహ చట్టం కన్వీనర్ మధుసూదన్ అయ్యవార్.



**ఎల్లారెడ్డి, జూలై 5, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో ని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా సలహాదారులు లింగమయ్య సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం అనేది వజ్రాయుధం లాంటిదని తెలిపారు. అనంతరం సహ చట్టం పట్టణ కన్వీనర్ మధు సూదన్ అయ్యవార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పైన ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలని మరియు అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని తెలిపారు. మాట్లాడుతూ. విద్య హక్కు చట్టం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో స.హ చట్టం కమిటీ లింగం పెట్ మండల కమిటీ అధ్యక్షులు దేవల ప్రభాకర్. జిల్లా కమిటీ సలహా దారులు లింగమయ్య తో పాటు ప్రిన్స్ పాల్ నాగేశ్వర రావు మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వృద్ధురాలికి అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో

## సకాలంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందజేత.



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 05

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వృద్ధురాలు లక్ష్మి (77) కి కాలు ఆపరేషన్ నిమిత్తమై బి నెగటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడం తో ఆపరేషన్ నిలిచిపోవడం జరిగింది. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ప్రభుత్వ ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ గౌడ్ 26 వ సారి సురేష్ ల సహకారంతో రెండు యూనిట్ల రక్తాన్ని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 17 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయడం జరుగుతుందని, 20 వేలకు పైగా రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. ఓ, ఏ బి, ఏబి నెగిటివ్ లకు సంబంధించిన రక్తం దొరకడం చాలా ఇబ్బందితో కూడుకొని ఉన్నదని, ఈ రక్త గ్రూపులకు సంబంధించిన దాతలు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ వారి యొక్క బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది స్వామి, జీవన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.

**బిక్కనూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్**

హాస్టల్ విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనాల్ వ్యాధులు రాకుండా వసతి గృహ పరిసర ప్రాంతాలలో నీటి నిలువ లేకుండా చూసుకొని దోమలు వృద్ధి చెందాకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,



ఆశా కార్యకర్తలు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది పనితీరు భేష్. జిల్లా ఎస్పీ సింధు శర్మ

## దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



కామారెడ్డి బ్యూరో, సూర్య మెజర్ న్యూస్, జూలై 05

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజున దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ. అనంతరం పోలీసులకు పలు సూచనలు సలహాలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని, పోలీస్ స్టేషన్ అధికారుల సిబ్బంది పనితీరు భేష్ అని కితాబు ఇచ్చారు. శుక్రవారం తనిఖీల్లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేయగా ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసులు విధులు నిర్వహించాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వరనయం జరిగిన చర్యలు తీసుకోవాలని వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసు కున్నారు. డ్యూటీ పరంగా ఆరోగ్యపరంగా ఏమైనా సమ స్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర నయం జరిగే విధంగా భరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ని సంప్రదించవచ్చని అన్నారు. అసాంఘిక కార్య కలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోర్టు సిబ్బంది సమర్థవంతంగా వెదురు నిర్వహించాలని మరియు 100 డయల్ చేస్తే తక్షణమే స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు బాగుందన్నారు. పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్య టించాలని ప్రజలతో సంబంధాలను కలిగి ఉండాలని సూచిం చారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పర చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగేశ్వరరావు, రూరల్ డిఎస్పీ ఇన్స్పెక్టర్ జార్జ్, ఎస్ఐ రాజు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 ను పగడ్బందీగా అమలు చేయాలి.

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలసిన ప్రతినిధులు.



కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, జులై 5

కామారెడ్డి జిల్లాలోని చాలా వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాలు మరియు మండల కేంద్రాలలో కనిపించని సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు, బోర్డులు ఉన్నా కూడా వాటిపైన పాత అధికారుల పేర్లు అలాగే కనిపిస్తున్నాయి. మారని కొత్త అధికారుల పేర్లు.. ఆయా గ్రామాలలో మండలా కార్యాలలో సందర్శించిన సహ చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు వెంటనే అధికారులు స్పందించి సమాచార హక్కు చట్టం 2005 పూర్తిస్థాయిలో అమలు చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డి.శ్రీనివాస్ రెడ్డి కి లిఖిత పూర్వకముగా ఫిర్యాదు చేసుకోవడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్, కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వెంటనే బోర్డులు నిర్మించి ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయవలసిందిగా ఉత్తర్వులు క్రింది స్థాయి ఉద్యోగులకు జారీ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులను స్థానిక అదనపు కలెక్టర్ అభినందించారు. అలానే మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా సలహాదారులు ఈక శ్రీనివాస్, అన్వర్ గౌరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: ఏబీవీపీ

బిక్కనూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్

అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను ఆపలేదని, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సంజయ్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాదులోని తమ సమస్యల పరిష్కారం కోసం టీజీపీఎస్సీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా గంధం సంజయ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగే నిరు ద్యోగులను మోసం చేస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా రంగంపై దృష్టి పెట్టాలని, విద్యారంగంలో ఉన్నటు వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఏబీవీపీ నాయకులు శివ కృష్ణ, దత్తాత్రేయ ఉన్నారు.



## మాస్ క్లీనింగ్ చేయిస్తున్న

# మున్సిపల్ చైర్ పర్సన్.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 05, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్కే లాడ్జ్ రోడ్డు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వానకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కామారెడ్డి పరిశుద్ధ నిర్వహణకు అత్యంత ప్రాధాన్య ఇస్తున్నానని పురపాలక చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. అలాగే 20 మంది లేబర్ ని పెట్టి దగ్గరుండి మాస్ క్లీనింగ్ చేయించారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మాస్ క్లీనింగ్ కొరకు జోన్ 1, జోన్ 2 చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, ఎస్సై పర్వేజ్,రవీందర్, మరియు జవాన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన

# మండల వ్యవసాయ అధికారిని

బిక్కనూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని మల్లుపల్లి గ్రామ శివారులో శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వరి నాట్లు వేస్తున్నందున వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, ఎక్కువగా ఆరుతడి పంటలను వేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామ రైతులు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి పంటలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థుల

# ఏకరూప దుస్తులను త్వరగా అందించాలి

బిక్కనూర్, జూలై 05, సూర్య మెజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించి రెండవ విడత ఏకరూప దుస్తులను త్వరగా అందించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మహిళా సమైక్య సభ్యులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో ఏకరూప దుస్తుల తయారీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకరూప దుస్తులను నాణ్యతతో కుట్టాలని మహిళా సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, మహిళా సమైక్య సభ్యులు, సీసీలు, ఐకెపి సిబ్బంది ఉన్నారు.